
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 17 సెప్టెంబర్ 2023 పేజీలు : 04


# హత్యల కలకలం..నిట్టూరులో కలవరం..!

**- యాడికి మండలం నిట్టూరులో మూడు హత్యలు - ఉలికిపడిన గ్రామస్థులు, పోలీసులు**



గ్రామస్థుల దాడిలో మృతిచెందిన నిందితుడు ప్రసాద్



ప్రసాద్ (ఫైల్ ఫోటో)



సుంకమ్మ మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు



సుంకమ్మ (ఫైల్ ఫోటో)



బాలరాజు (ఫైల్ ఫోటో)



మృతుల కుటుంబాల్లో అలముకున్న విషాదఛాయలు

తాడిపత్రి, సెప్టెంబరు16, ప్రభాతవార్త

తాడిపత్రి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని యాడికి మండలం నిట్టూరులో శనివారం తెల్లవారు జామున జరిగిన మూడు హత్యలతో అటు గ్రామస్తులు, ఇటు పోలీసులు కలవరపాటుకు గురయ్యారు. పోలీసులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాడికి మండల పరిధిలోని నిట్టూరులో బాలరాజు(52), సుంకమ్మ(47) దంపతులు రజక వృత్తితో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇంటి బయట చెట్టుకింద ఆదమరచి నిద్రిస్తుండగా వారి ఇంటి ఎదురుగా ఉన్న ప్రసాద్ కొడవలి (మచ్చుకత్తి)తో బాలరాజుపై హఠాత్తుగా దాడి చేశాడు. మెడపై బలమైన గాయం కావడంతో బాలరాజు ప్రతిఘటించలేకపోయాడు. పక్కనే పడుకొని ఉన్న సుంకమ్మ తన భర్తను చంపవద్దని కాళ్లు పట్టుకున్నా కూడా నిర్దాక్షిణ్యంగా ఆమెను కూడా నరికేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సమీపంలోని మరో వ్యక్తి ఈ అలికిడిని చూసి కేకలు వేయడంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పోగయ్యారు. ఘటనా స్థలాన్ని చూసి, దంపతుల హత్యకు కారణమైన ప్రసాద్‌ను కట్టడి చేయడానికి గ్రామస్థులు చుట్టుముట్టారు. గుమిగూడిన గ్రామస్థులపై కూడా నిందితుడు తిరగబడటంతో తమను తాము కాపాడుకోవడానికి జనం నాపరాళ్లతో దాడికి దిగారు. ఈ సంఘటనలో ప్రసాద్‌కు బలమైన గాయాలు కావడంతో అతను కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఇంతలో సమాచారం అందుకున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సీఐ శంకర్‌రెడ్డి, ఇతర ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం డీఎస్పీ గంగయ్య నిట్టూరుకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలించి శవపరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆసుపత్రికి చేరుకొని, నిట్టూరు గ్రామస్తులతో సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

### జిల్లా వ్యాప్తంగా కలకలం..!

ఉదయాన నిద్రలేవకుండానే జరిగిన ఈ హత్యల కలకలంతో ఇటు గ్రామస్థులు, అటు పోలీసులు ఒకింత కలవరపాటుకు గురయ్యారు. జంట హత్యలకు కారకుడని చెబుతున్న నిందితుడు ప్రసాద్ కొద్దిరోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడని, అందుకు చికిత్స కూడా తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇతనితో గొడవపడి తన ఇద్దరు పిల్లలతో కలసి భార్య పుట్టింటికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రతి అమావాస్యకు తమ కొడుకులో కొంత మార్పు వస్తోందని, అతని కదలికలపై రెండు మూడు రోజులుగా తల్లిదండ్రులు నిఘా ఉంచుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. బుధవారం అమావాస్య పూర్తవగా, శుక్రవారం రాత్రి కూడా చాలా సమయం వరకు మేలుకొని ఉన్న తల్లిదండ్రులు ఒకింత కునుకు తీయగానే ఈ ఘోరం జరిగిపోయిందని స్థానికులు చెబుతుండటం గమనార్హం. నిందితుడు ప్రసాద్ గతంలో తన తల్లిదండ్రులతో గొడవపడి తాడిపత్రికి వెళ్లిపోతే..హత్యకు గురైన బాలరాజే వారికి నచ్చచెప్పి ప్రసాద్‌ను తల్లిదండ్రులతో కలిసి ఉండేలా చర్యలు తీసుకున్నాడని కూడా స్థానికులు పేర్కొన్నారు. అలాంటి బాలరాజు దంపతులపైనే ఇలాంటి ఘోరం తలపెడతాడని ఊహించలేదని మృతుల బంధువులు పేర్కొన్నారు. ఈ హత్యలకు గురైన ముగ్గురూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం. బాలరాజు,సుంకమ్మల కుమారుడు సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలతో నిట్టూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.






# జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్‌గా మారుతిరెడ్డి



మారుతిరెడ్డి



వైసిపి నేత వేణురెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వైసిపి పట్టణ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.మారుతిరెడ్డిని శ్రీసత్యసాయి జిల్లా జగనన్న కన్వీనర్లు సచివాలయాలు (జెసిఎస్) కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వైసిపి కార్యాలయంలో జెసిఎస్ విభాగం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కో ఆర్డినేటర్లను నియమించారు. పట్టణంలో వైసిపిలో ముఖ్యనేతగా వున్న మారుతిరెడ్డి పార్టీకి అందించిన సేవలను గుర్తించి అధిష్టానం ఈ పదవికి ఎంపిక చేసినట్లు తెలిసింది.

కాగా శనివారం సాయంత్రం వైసిపి నియోజకవర్గం నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వరుసగా నాల్గవ ఏడాది వైఎస్ఆర్ కాపునేస్తం

**- మహిళల సంక్షేమమే ధ్యేయం - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్**



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెడ్‌పిచైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్, ప్రజాప్రతినిధులు



కాపునేస్తం మెగా చెక్కు అందచేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి శనివారం వర్చువల్‌గా వరుసగా నాల్గవ ఏడాది వైఎస్ఆర్ కాపునేస్తం పథకం కింద కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలకు చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మహిళా లబ్దిదారులకు ఆర్థిక సహాయం మంజూరు చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వరుసగా నాల్గవ ఏడాది వైఎస్ఆర్ కాపునేస్తం పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేసే కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, డిఆర్‌ఇ గాయత్రిదేవి, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్టీసి రీజనల్ డైరెక్టర్ మంజుల, డిసిసిబి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ రిజ్వాన్, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, బిసి కార్పోరేషన్ అకౌంటెంట్ గోవిందరాజులు, వివిధ శాఖల అధికారులు, కాపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా నాల్గవ ఏడాది వైఎస్ఆర్ కాపునేస్తం పథకం కింద కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాల లబ్దిదారులకు ఆర్థిక సాయం అందచేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలు 75 వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని అందించడం పట్ల కాపు మహిళల తరుపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ఆర్ కాపునేస్తం కింద అర్హులైన 4,989 మంది లబ్దిదారులకు 7.48 కోట్ల లబ్ది చేకూరిందని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ఆర్ కాపునేస్తం కింద అర్హులైన 4,431 మంది లబ్దిదారులకు 6.64 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ఆర్ కాపునేస్తం కింద అర్హులైన 4,121 మంది లబ్దిదారులకు 6.18 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ఆర్ కాపునేస్తం కింద అర్హులైన 4,670 మంది లబ్దిదారులకు 7 కోట్ల రూపాయల లబ్ది కలిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని కాపు మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం జెడ్‌పిచైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్‌లు కాపు మహిళలకు వైఎస్ఆర్ కాపునేస్తం పథకం కింద మంజూరైన 7.48 కోట్ల రూపాయల మెగా చెక్కును అందచేశారు.



### వైఎస్ఆర్ కాపునేస్తం ఎంతో ఉపయోగకరంగా ఉంది : జి.రత్న :

మహిళలకు వైఎస్ఆర్ కాపునేస్తం ఎంతో ఉపయోగకరంగా వుందని నగరంలోని సాయినగర్‌కు చెందిన జి.రత్న తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### కాపునేస్తం డబ్బులతో చీరల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా : ఎల్.శ్రీదేవి

కాపునేస్తం పథకం కింద వచ్చిన డబ్బులతో చీరల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అనంతపురం నగరంలోని సాయినగర్‌కు చెందిన ఎల్.శ్రీదేవి అనే లబ్దిదారురాలు పేర్కొంది. ఇలాంటి ముఖ్యమంత్రి మరో ఐదేళ్లు కొనసాగించే విధంగా మహిళలందరూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి సహకరిస్తామన్నారు.

# రాహుల్‌తో రఘువీరా భేటి

**- హైదరాబాద్‌లో సిడబ్ల్యూసీ సమావేశం**



రఘువీరారెడ్డితో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిడబ్ల్యూసి మెంబర్, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డితో ఆప్యాయంగా మాట్లాడారు. రఘువీరారెడ్డితో యోగక్షేమాలు అడిగి ఆప్యాయంగా రాహుల్‌గాంధీ మాట్లాడించడం విశేషం. ఈ సంఘటన ఎ క్కడో జరగలేదు. సిడబ్ల్యూసి సమావేశాల్లో పాల్గొనేందుకు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా రాహుల్ గాంధీ మాజీ మంత్రి రఘువీరారెడ్డి కలిశారు.

# ఇళ్లపట్టాలను పంపిణీ చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్



లబ్ధిదారులతో మంత్రి, జడ్పిటిసి

శెట్టూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా శెట్టూరు మండల పరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామంలో దశాబ్దాల నుంచి సుమారు 35 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న అయ్యగార్లపల్లి నిరూపేదల భూ సమస్యను విన్న రాష్ట్ర శిశు సక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఎట్టకేలకు భూ సమస్యను పరిష్కరించి క ళ్యాణదుర్గం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గ్రామంలోని 30 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి గ్రామస్తులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టు కుట్రే

**- వైసీపీ నాయకుల అవినీతి కథ తెలుస్తాం**
**- తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత**



దీక్ష సభలో మాట్లాడుతున్న పరిటాల సునీత

ఆత్మకూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టుపై ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన త్వరలో బయటకు వస్తారని తెదేపా మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షను మండల తెదేపా నాయకులు నల్ల కండువాలు,రిబ్బన్లు,ధరించి దీక్షను చేపట్టారు.తెదేపా నాయకులు చెప్పటిన దీక్షకు మాజీ మంత్రి పరిటాల సునీత హజరైన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిందే కాక వైసిపి నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వారి అవినీతి కథను ఖచ్చితంగా తేలుస్తామని,తిన్న ప్రతి పైసా కక్కిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. ఎలాంటి తప్పు చేయకేండానే ఆయనను జైలుకు పంపారని దీనికి వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. చంద్రబాబుపై ఒక అవినీతి కేసు కూడా నిలవలేదన్నారు.ఆయన మచ్చ లేని నాయకుడని కొనియాడారు.దేశంలోని ఐటి ఉదోగ్య స్థులు అందురూ చంద్రబాబు అరెస్టును ఖండిస్తూన్నా రన్నారు. వైసిపి నాయకులు నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.సిఎం జగన్ నిర్వహించిన సభలో చంద్రబాబు గురించి మాట్లాడితే జనం సభ నుంచి వెళ్లిపోతున్నారని తెలిపారు.సీఎం జగన్ చంద్రబాబును అరెస్టు చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు.ఇష్టానుసారంగా మాట్లాడుతూన్న వైసీపీ నాయకులు చేసిన అవినీతి,భూదందాలు,ఇసుక దోపిడిలపై మేము అధికారంలోకి వచ్చాక విచారణ చేప్పటి

మిగతా 2లో...

### రిజిస్ట్రేషన్ శాఖలో

# ఇన్‌చార్జుల పాలన...!

**- రెండు డీఆర్, పలు సబ్ రిజిస్టార్ పోస్టులు ఖాళీ**
**- ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం**




అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తోంది. అలాంటి శాఖలో రెండు డీఆర్ పోస్టులు, పలు సబ్ రిజిస్ట్రార్ పోస్టులు ఖాళీగా వున్నాయి. దీంతో ఇన్‌చార్జ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో డిఐజి. అడిట్ డిఆర్. అనంతపురం డిఆర్, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ కార్యాలయాలు, 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. అందులో అనంతపురం డిఆర్‌గా పనిచేస్తున్న ఇ.నాగభూషణం ఇటీవల పలు కారణాలతో

మిగతా 2లో...

# నువ్వా మా అధినేత చంద్రబాబును పోటీ చేయమనేది..

**- మీ కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టినది తేదేపానే..**
**- వైసీపీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డిపై టీడీపీ సీనియర్ నేత పిజెఆర్ ధ్వజం**



నిరసన తెలియజేస్తున్న పిజెఆర్

అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుంతకల్లు తేదేపా ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో గుంతకల్లు మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారం టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి గుంతకల్లు పట్టణంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలి బాబుని విడుదల చేయాలి, సీఎం జగన్‌రెడ్డి డౌన్‌డౌన్ అని నినాదాలు చేశారు. అనంతరం జీవానందరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మా అధినేత నారా చంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రుడిగా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారని అది చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి 16 నెలలు జైల్లో ఉన్నందున కక్షపూరితంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మరిచి బాబుపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. నారా చంద్రబాబునాయుడు విడుదల అయ్యే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగినప్పుడు

మిగతా 2లో...

# చంద్రబాబునాయుడు వెంటనే విడుదల చేయాలి

- 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు


నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**
తేదేపా పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని 101 కొబ్బరికాయలు కొట్టి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని శ్రీపట్టాభికోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కళ్యాణదుర్గం తేదేపా అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో పలువురు తేదేపా నాయకులు,


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కార్యకర్తలు పాల్గొని పురాతన కోట పట్టాభిరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడును వెంటనే విడుదలచేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తేదేపా ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండకట్టారు. దార్శనికుడు భవిష్యత్ తరాలకు ఫలాలను అందించే విధంగా నిరంతరం ఆలోచించే వ్యక్తిని అనాలోచితంగా ఇలా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంటూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న భూరక్ష భూసురక్షను రైతులు సద్వినియోగం చేసుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త, :** జగనన్న భూరక్ష భూసురక్షను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బాలకిషన్ అన్నారు. మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో జగనన్న భూరక్ష భూసురక్ష గ్రామ సభనిర్వహించి రైతులకు రీసర్వేపై అవగాహన కార్యక్రమంను నిర్వహించి భూముల రీసర్వేలో రైతులు తమ భూములను హద్దులు గుర్తించుకొని రైతుల భూముల అన్యాక్రాంతం కాకుండా పక్కా అదారాలు ప్రభుత్వం రైతులకు అందించే కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు అవగాహన కల్పించారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్


వైద్యం అందిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 16 ప్రభాత వార్త, :** మండలంలోని భైరసముద్రంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేను శనివారం డాక్టర్ రాజేష్ కుమార్, ఎంపిడీఓ దాసా నాయక్ పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు వైద్య పరిక్షలు నిర్వహించి వ్యాదులను గుర్తించాలని సూచించారు. వాలెంటీరు ఎఈఎన్‌యంలు సచివాలయ సిబ్బంది ప్రతి ఇక్కరూ ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు.

# చంద్రబాబుకు మద్దతుగా వలసలో టిడిపి నాయకులు మౌన దీక్ష


మౌనదీక్షలో కూర్చున్న టిడిపి,జనసేన నాయకుల దృశ్యం

**అమరాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలో వలసన గ్రామం నందు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు జైలులో పెట్టడం ద్వారా నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకలు, జనసేన పార్టీ నాయకలు మౌనదీక్షను శనివారం చేపట్టారు. దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం టిడిపి నాయకులు, జనసేన నాయకలు మౌన దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు గ్రామ సంచియతీ టిడిపి కనీకవనర్ గణేష్, చంద్రశేఖర్ గౌడ్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, ఎంపిటిసి శ్వేత, టిడిపి నాయకులు నిరంజన్, మంజునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మౌన దీక్షకు ముందు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరుస్టు చేసి జైలులో పెట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ముఖ్యంగా కడిగిన అణిముత్యంగా బయటకి వచ్చి చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన పోరాటం చేయడం తథ్యమన్నారు. అదేవిధంగా శ్రీ మారమ్మ దేవి దేవాలయం నందు చంద్రబాబును జైలు నుండి త్వరగా విడుదల చేయాలని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీకి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం జమీర్ నేడు వైకాపాలో చేరిక

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** పట్టణంలోని పదవ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు కృష్ణాపురం జమీర్ నేడు ఆదివారం వైసిపి పార్టీలో చేరుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాపురం జమీర్ వారి కుటుంభ సభ్యులు, వారి మిత్రులు, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నామని కళా జ్యోతి సర్కిల్ దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి, జామియా మజిద్ దగ్గర ఏర్పాటు చేసిన సభలో పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారి అనుచరులు కోరారు.


కృష్ణాపురం జమీర్

# రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి చరిత్రలో గొప్ప విజయం

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయచౌదరి


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**
పట్టణ కేంద్రంలో వాల్మీకి సర్కిల్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం 3వ రోజు రిలే నిరాహార దీక్షలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, టిడిపి యువనేత ఉన్నం మారుతిచౌదరి, టిడిపి


కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు

నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా కంబదూరు మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు శివన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ.. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు ఆర్‌జి. శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లక్ష్మినారాయణ, రాష్ట్ర మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, మాజీ ఎంపిపి దండా వెంకటేషులు, రాష్ట్ర కళ్యాణదుర్గం మండలం పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ జడ్పిటిసి కొళ్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మల్లిపల్లి నారాయణ, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, క్లస్టర్ ఇన్‌చార్జ్ తిమ్మరాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు, మాజీ కౌన్సిలర్ నాగరాజు, శ్రీనివాసులు, గురుప్రసాద్, రంగప్ప, తిప్పరెడ్డి, బోయ జయరాములు, మంజునాథరెడ్డి, రాజశేఖర్, వెంకటేషులు, ఈరన్న తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 25వ తేదిన జిల్లా కలెక్టరేట్ ముట్టడి

**శెట్టూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ ఆదేశాల మేరకు రేపు ఆదివారం ఉదయం 11 గంటలకు కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సమస్యలపై సత్యసాయి పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన కరపత్రాలు పోస్టర్లను విడుదల చేయుటకు ముఖ్య అతిథులుగా రాయలసీమ జిల్లా అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఉరవకొండ రాజుమాదిగ, జిల్లాప్రధాన కార్యదర్శి గౌకుంట్ల రవి మాదిగ, సత్యసాయి పుట్టపర్తి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి మాదిగ, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్‌కుమార్ మాదిగ, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ఉదయ్‌కుమార్ మాదిగ, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు దురదకుంట తిమ్మరాజు మాదిగ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప మాదిగ, మొదలగు ముఖ్య నాయకులు హాజరు కాగలరని ఆయన పేర్కొన్నారు.

# వినియక విగ్రహ నిమజ్జనలో జాగ్రత్తలు పాలించాలి

- సిఐ సుబ్బరాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

**గోరంట్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** సత్యపసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పునుకొండ డిఎస్పి హుస్సేన్ పీరల ఆదేశాల మేరకు 18వ తేది నుండి నిర్వహించే వినియక చవితి పండగ సందర్భంగా గోరంట్ల పోలీసన స్టేషన్


సమావేశంలో పాల్గొన్న వినాయక కమిటి సభ్యులు

ఆవరణంలో శనివారం సిఐ సుబ్బరాయుడు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న ఉత్సవ కమీటి సభ్యులకు గణేష్ విగ్రహ ప్రతిష్ట, నిమర్జనానికి సంబంధించిన నియమాలు తీసుకోవాల్సిన ముదస్తూ జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహం ప్రతిష్ట చేసిన ప్రతి ఒక్కరు మూడు రోజులు అనగా 18వ తేది నుండి 20వ తేది వరకు మాత్రమే అనుమతి ఉందని, వినాయక చచవితి పండుగ సందర్భంగా ఎలాంటి అల్లర్లూ లేకుండా శాంతియూతంగా భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని, వినాయక ఊరేగింపులో రంగులు చల్లుకోవడం, ఇతర ప్రార్ధన మందిరాల వద్ద కేకలు, ఈలలు వేయడం బైక్ ర్యాలీ నిర్వహించడం, మద్యం సేవించడం, డిజేలే వాడడం, తప్పేట్లు వాయించడం చేయ కూడదని అలా చేసిన ఏడల చట్టపరమూన చర్యలు తీసుకుంటామని, మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ, పోలీసులు, పంచాయతీ అధికారుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని, విగ్రహాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలని పైన తెలిసిన నియమాలు ఉల్లంగించి ఏడల ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతలు తీసుకోవాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా నిమజ్జనం చేసుకోవాలని కోరారు.

# హలుకూరులో ఆంజనేయ స్వామికి విశేష పూజలు


విశేష పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హలుకూరు గ్రామం నందు ఆంజనేయ స్వామికి తెలుగుదేశం పార్టీ నాయకులు విశేష పూజలు నిర్వహించి 116 టెంకాయలను కొట్టి చంద్రబాబు నాయుడు సత్వరమే జైలు నుండి విడుదల కావాలని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, మాజీ సర్పంచ్ ప్రకాష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జైకుమార్, మాజి డిలర్ శ్రీనివాస్, హలుకూరు నాగరాజు, మాజి డిలర్ రామన్న హలుకూరు పంచాయతీ అధ్యక్షుడు చన్న బసప్ప, రాజు తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని వారు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసనలు కొనసాగించారు. శనివారం హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని త్యాగరాజనగర్‌లో వెలసిన శివాలయంలో ఆ వార్డు నాయకుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న వేణురెడ్డి

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**
వార్డులోని సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హిందూపురం వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15,16 వార్డుల్లో ఆయన పర్యటించి వార్డులోని సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. వార్డులో ఎలాంటి సమస్యలు వున్న తన దృష్టికి తీసుకరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సహాయక కార్యదర్శి కౌన్సిలర్ షాజియాఫరూక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించాలి

- ఎంపిడిఓ సౌజన్య కుమారి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సచివాలయాలలో వచ్చే ప్రతి వ్యక్తికి సమస్యతు పరిష్క రించే విధంగా, తమ విదులను సేవా భావంతో బాధ్యతగా మెలిగి పరిష్కరించే దిశలో ఉండాలని ఎంపిడిఓ సౌజన్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలో తుమ్మల, గోట్లురు-1, గోట్లురు-2 సచివాలయాలను శనివారం ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ఏ విధంగా అమలు చేస్తున్నారు? వాటి ప్రగతి వివరాలను కంపూటర్లో ఏ విధంగ నమోదు చేస్తున్నారు? ఎక్కడైనా ఏదైనా సమస్య దార్ఘకాలిక పెండింగ్‌లో ఉందా? సచివాలయ సమస్యలు ఏమైనా ఉన్నాయా? అన్న విషయాలపై ఆరాధీశారు. పలు అధివృద్ధి కార్యక్రమాల నివేధికలను అడిగి తెలుసుకొని, సచివాలయంలో గల పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

# మట్టి వినాయక విగ్రహాలనే వాడండి


మట్టి వినాయకుల దృశ్యం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేది జరుపుకోనే వినియక చవితి పండుగను మట్టితో చేసిన వినాయకున్నే పూజలు నిర్వహించి పర్యావరణాన్ని కాపాడాలని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో మట్టి వినాయక తయారి కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ మట్టి వినాయక తయారీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ కళను ప్రదర్శించారు. విద్యార్థులు మట్టితో చేసిన వినియక విగ్రహాలు అందర్ని ఆకట్టుకున్నాయి. అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు రిజ్వాన్ భాషా బహుమతులతో సత్కరించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని వాడాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమణ, కరస్పాండెట్ ఫేక్ సెకున్, ఉపాద్యాయ, బోదనేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో ఇన్‌చార్జుల పాలన...!

**మొదటిపేజీ తరువాయి...** మృతి చెందారు. దీంతో ఆయన బాధ్యతలను శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్‌కు అప్పగించారు. అలాగే గత కొంత కాలంగా ఆడిట్ డిఆర్ పోస్టు కూడా ఖాళీగానే వుంది. ఆ పోస్టు ఇన్‌చార్జ్ బాధ్యతలను కర్నూల్ జిల్లా డిఆర్‌కు అప్పగించారు. అలాగే అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ మూర్తిపై ఇటీవల ఏసీబీ దాడులు జరగడంతో ఆయన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆ పోస్టు ఇన్‌చార్జ్ బాధ్యతలను అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇస్మాయిల్‌కు కొన్ని రోజులు అప్పగించారు. తాజాగా ఆ పోస్టులోకి గ్రూప్-1 ఆఫీసర్‌ను నియామించారు. అదే కార్యాలయంలో జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్ పోస్టు కూడా ఖాళీగానే వుంది. ఆ పోస్టులో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి.జి. రెడ్డికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న అలీప్పై ఇటీవల ఏసీబీదాడులు జరగడంతో ఆయన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మంజునాథ్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అలాగే కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రామ్మోహన్‌ను పలు కారణాలతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. దీంతో గుత్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రసాద్ బాబుకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. అలాగే బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ పోస్టు గత కొంత కాలంగా ఖాళీగా ఉండటంతో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శీనా నాయక్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించారు. అలాగే మడకశిర సబ్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీగాఉండటంతో అక్కడే సీనియర్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భాగ్యలక్ష్మికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అలాగే తనకల్లులో రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీగా ఉండటంతో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుళ్ళాయిస్వామికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అలాగే పెనుకొండలో రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నల్లప్పకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇన్‌చార్జుల బాధ్యతలు అప్పగించడం వలన డీఆర్‌లు, సీనియర్ అసిస్టెంట్లకు పనిభారం భారీగా పెరిగింది. ఈ ఖాళీ పోస్టులను త్వరగా భర్తీ చేస్తే పనిభారం తగ్గి, పాలన కూడా సవ్యంగా కొనసాగుతోంది. ఈ విషయం ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా పోస్టులను వెంటనే భర్తీ చేసి తమపై పనిభారం తగ్గించాలని పలువురు ఆ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

# మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని విడుదల చేయకపోతే వైసిపి పై ప్రజా యుద్ధమే


టిడిపి నాయకులు టెంకాయలు కొడుతున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి, సీనియర్ రాజకీయ నాయకులు అయిన చంద్రబాబు నాయుడుని విడుదల చేయకపోతే వైసిపి ప్రభుత్వంపై ప్రజా యుద్ధమే జరుగుతుందని పలువురు సీనియర్ టిడిపి నాయకులు పని కుమార్, నాగురా హుస్సేన్, కేశగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా నిరసన కార్యక్రమంలో


నిరిహార దీక్ష చేస్తున్న పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు

భాగంగా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా విడుదల కావాలని కోరుతూ, ఎన్టీఆర్ సర్కిల్‌లోని పాండురంగ స్వామి ఆలయంలో టిడిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలను నాయకులు పగలకొట్టారు. అనంతరం నాలుగవ రోజు టిడిపి నాయకులు దీక్షలో కూర్చున్నారు. వీరికి న్యాయవాదులు రైతు సంఘం నాయకులు జెవి రమణ, ముత్యాలప్ప, రామ్మోహన్‌రావ్‌లు సంఘీభావంతో కూడిన మద్దతును పలికారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ నీతి నీజాయతికి మారు పేరు తెచ్చుకున్న చంద్రబాబును అక్రమంగా అన్యాయంగా వైసిపి ప్రభుత్వం కక్షగట్టి అరెస్టు చేయడం దారుణమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం విడుదల చేయకపోతే తాము దీక్షలు ఆపేది లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తుల బాబ్జి, అంబటి సనత్,, కొత్తపేట ఆది, అనంతయ్య, జంగం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సాయిబి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు కుట్రే


చంద్రబాబు అరెస్టు అక్రమమని ప్రజలకు తెలుపుతున్న పరిటాల సునీత

**మొదటిపేజీ తరువాయి...** ఖచ్చితంగా వారి నుంచే కక్కిస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తన సొంత మండలానికి ఏమీ చెయలేకపోయారని, ఆయన ఏమీ పని చేసిన కమీషన్లు కావాలని, గాయిత్రి డైరీ వారిని కూడా బెదిరించారన్నారు. ఆత్మకూరు మండలంలో ఎవరు ఎంత అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఎంత అవినీతి చేశారో మండల ప్రజలకు తెలుసు అని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ ధర్మవరపు బాలాజీ, కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ పిల్లల వేణుగోపాల్, శశాంక్ చౌదరి, కందుల ఓబుళపతి, పూల ఓబుళపతి, అక్కులప్ప, రాందాసు, ఆనంద్, సూర్యనారాయణ ఆచారి, బాబా, వలీ ,మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వా మా అధినేత చంద్రబాబును పోటీ చేయమనేది..


మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** అక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ గుండాల తాండ గ్రామం చీకటిలో ఉంది అని అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హిమాపురం గ్రామానికి రోడ్లు బస్సు నీటి వసతి లేదు, కత్రిమాల గ్రామంలో సీసీ రోడ్డు మధ్యలో డ్రైనేజీ నిర్మించుకున్నారన్నారు. ఏ గ్రామంలో చూడు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందన్నారు. గుత్తి పట్టణానికి తాగునీటి సమస్య ఉండకూడదని మా అధినేత 173 కోట్లు ఖర్చు పెట్టి నీటిప్రాజెక్టు తెస్తే వాటిని ప్రారంభించకుండా గాలికి వదిలేయడంతో గుత్తిలో తాగునీటి సమస్య ఎక్కువ అయిందన్నారు. ఆసుపత్రి, కాలేజీలు నాసిరకం కట్టడాలను కట్టించి 30 శాతం వాటా తిని నిండు రెండు ప్రాణాలు బలిగొన్నావు, వారి కుటుంబ ఉసురు తగులుతుందన్నారు. గుత్తిలో తాగడానికి గుక్కెడు నీళ్లు లేక ప్రజలు అల్లాడుతుంటే, గుంతకల్లు మురుగునీటి శుద్ధ ప్లాంట్ పెట్టాను అంటావ్.. అంటే నీకు గుత్తి ప్రజల ఆవేదన పట్టదా..? ఓహో అంటే నీకు వారు కమషన్ ఇవ్వరు కదూ.. మురుగునీటి ప్లాంట్ మీద అయితే 30 శాతం కమషన్ తగ్గదు కదు వెంకటరామిరెడ్డి అన్నారు. ఏదో రెవెన్యూ డివిజన్‌తెచ్చానంటున్నావ్.. జిల్లాలు విభజనలో డివిజన్‌కు రెవెన్యూ వచ్చినందుకు నీకు భూ దందాలకు నిలయంగా మారిందన్నారు. ఏ ఒక్క మోటేషన్ జరగాలన్నా మీ కనుసంధాల్లోనే జరగాలి, వచ్చిన కమిషన్లు 30 శాతం వాటా మీ ఇంటికి చేరాలి. ఇదినిజం కాదా వెంకటరామిరెడ్డి, మీకే కాదని మీ వియ్యంకుడికి గిప్పుగా కోట్లు విలువ చేసే పామిడి మండలం కొండాపురానికి చెందిన రామ దేవాలయ భూమిని కర్నూలు జిల్లా ఆలూరు నివాసి రామస్వామి అంటూ మీ వియ్యంకుడి బంధువైన ఆలూరు రామస్వామి మీద పామిడిలో 11 ఎకరాలు ఎక్కిస్తారు. ఇది తెలిసిన మీడియా వాళ్లు అడిగితే చేసిన అధికారితోనే తప్పుగా ఎంట్రీ చేశామని చెప్పిస్తారు. పామిడి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభిస్తే, ఆసుపత్రిలో వెంటిలేటర్ కంప్యూటర్ జనరేటర్ లేదు. రోడ్డు పూర్తి కాకనే ప్రారంభిస్తేవి అన్నారు. ఇక బ్లడ్ బ్యాంకు అంటారా ప్రజల ధనాన్ని రాబంధులు పీక్కున్నట్లు తిన్నావు.. ఇప్పుడు చివరికి ప్రజల రక్తం కూడా తాగేసి బ్లడ్ బ్యాంకు అంటూ ఆ నిధులు కూడా మింగావన్నారు. బిసి ఓట్లతో గెలచిన నీకు బోయలకు యాదవులకు అన్ని కులాల వారికి ఎక్కడ కమ్యునిటీ హాల్ కట్టించావో చూపాలన్నారు. డిఎస్పీ కార్యాలయం గుంతకల్‌కు తెచ్చాను అంటున్నావ్ ఎందుకటే నీవు చేసే ఇసుక దందాకు అటు డిఎస్పీ తాడిపత్రి వారు నీకు నీరు తాగిస్తున్నారని, పై నాయకుల కాల్లోవేల్లో పడి అదికూడా గుంతకల్లు తెచ్చుకుని సాఫీగా ఇసుక దందాను చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తూ కోట్లు కొల్లగొడుతున్నావ్ ఇది కదా నీ బతుకు వెంకటరామిరెడ్డి అని, ఏమన్నా అంటే మా నాన్న ఎమ్మెల్యే, మా అన్నయ్య ఎమ్మెల్యే నేను ఎమ్మెల్యే అంటావ్. గుంతకల్లు మా జితేంద్రగౌడ్ అన్న ముందు నీవు ఓడిపోలేదా ఈ రోజు ముసిరిన మీసాలు తిప్పి నీ భాగవతాలు బయటపెట్టిన 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడిని నా ముందు పోటీ చేయమంటావ్. నీకు మా జితేంద్రనే ఎక్కువ కాదకూడదంటే చంద్రబాబు ఇంటి ముందు ఉన్న కుక్కచాలు నీ మీద గెలవడానికి, తస్మాత్ జాగ్రత్త వెంకటరామిరెడ్డి నోరు అదుపులో ఉంచుకో లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయండి

### - నగర మేయర్ మహ్మద్ వసీం



రోడ్లను పరిశీలిస్తున్న మేయర్ వసీం

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

నగరంలో జరుగుతున్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. నగరంలోని 24వ డివిజన్ పరిధిలో రూ.16 లక్షల జీజీఎం నిధులతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను శనివారం నగర మేయర్ మహ్మద్ వసీం పరిశీలించారు. త్వరితగతిన, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగర అభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి కృషితో నగరంలో సిమెంట్ రోడ్ల ఏర్పాటుతోపాటు డ్రైనేజీలను కూడా ఏర్పాటు చేసి పారిశుధ్య మెరుగునకు చర్యలు చేపట్టామన్నారు. నగరంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో పలు అభివృద్ధి పనులకై 14వ ఆర్థిక నిధులు, 15వ ఆర్థిక నిధులను, జనరల్ ఫండ్స్, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్ అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందన్నారు. నగరంలో ప్రధాన రహదారుల అభివృద్ధితోపాటు అన్ని డివిజన్ల పరిధిలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి అత్యధిక నిధులను కేటాయించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, కమల్‌భూషణ్ పాల్గొన్నారు.

## జనసేన రవికుమార్‌ను కలిసిన టిడిపి నాయకులు

### - పవన్‌కళ్యాణ్ ఆదేశాలే మాకు శిరోధార్యం

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జనసేన పార్టీ నేత భవాని రవికుమార్

రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు వేగంగా చోటు చేసు కుంటున్నాయి. వారం రోజుల క్రితం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేయడం పట్ల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించిన విషయం విధితమే. చంద్రబాబుకు సంఘీభావం తెలపడంతోపాటు వైసీపీ నిరంకుశ వైఖరిని ఎండగడుతూ.. రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని స్పష్టం చేసిన నేపథ్యంలో తెలుగుదేశం, జనసేన శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం టిడిపి నాయకులు, కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీ, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, మాజీ కార్పోరేటర్ బయ కృష్ణకుమార్, టిఎన్ఎస్ఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మినరసింహా, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సైపుద్దీన్; మణికంఠబాబు తదితరులు జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయమైన మాకు శిరోధార్యమన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో తెలుగుదేశంతో కలిసి పని చేస్తామని, సైకో పాలనలో రాష్ట్రంలో జరుగు తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డిస్‌ప్రకాష్, బెస్త పవన్‌కుమార్, పిఎన్.రాజు, నాగభూషణం గౌడ్, వడ్డే వెంకటరాముడు, ప్రభాకర్‌రెడ్డి, ఇస్మాయిల్, ఏరిస్వామి, పోతులయ్య, వడ్డే వెంకటేష్, సాధిక్, శివకుమార్, బి.వెంకట రాముడు, ఆర్‌వి.చలం, కలిమిశెట్టి రాజా, సత్తిస్వామి, కొత్తకోట కాశిం, బెస్త సూరి, రఫీ, ప్రమీలమ్మ, గంగాదేవి, రమాదేవి, సాయి ఈశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29న ఛలో కలెక్టరేట్ ముట్టడి



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

మాదిగల సమస్యలపై ఈ నెల 29న సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు ఎమ్మార్పిఎస్ రాయలసీమజిల్లాల అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప మాదిగ పేర్కొన్నారు. శనివారం నగరంలో కలెక్టరేట్ ముట్టడి పోస్టర్లను ఎమ్మా ర్పిఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాదిగ మాటా డుతూ.. 29 సంవత్సరాలుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి అమలుకు నోచుకోలేదన్నారు. కేవలం రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో ఓట్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మాదిగ యువతకు స్వయం ఉపాధి సబ్సిడి రుణాలు గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కరికి రుణాలు మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు యం.రాజు, ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ, టైలర్ వన్నూరుస్వామి, తిమ్మంపల్లి వెంకటేసు, నాయకులు నాగరాజు, నాగన్న, గంగాధర్, తిప్పేస్వామి, శివ, నారాయణస్వామి,పసలూరు లక్ష్మన్న, కుళ్లాయప్ప, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి ముందస్తు వేడుకలు



వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక అశోక్‌నగర్‌లోని మినర్వ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు వీనుల విందుగా జరిగాయి. విద్యార్థులలోని సృజనను వెలికి తీస్తూ బంకమట్టితో గణపతి విగ్రహాలను రూపొందించే అంశంతో కార్యక్రమం ప్రారంభ మైంది. చక్కని విగ్రహాలను తయారు చేసిన విద్యార ఉథలను ఉత్సాహపరుస్తూ, చక్కని బహుమతులను పాఠశాల క రస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులకు అందించారు. వీరు విద్యార్థులను ఉద్దేశిస్తూ, అధ్యాత్మిక ఐకమత్యం వినాయక చవితికి మూలం గణపతికి ఉన్న తల్లిదండ్రులపై భక్తిని సూక్ష్మ బుద్దిని ఆత్మ విశ్వాస శక్తిని విద్యార్థులు అవగాహన చేసుకుని ఆచరించాలన్నారు. పర్యవరణ పరిరక్షణకు మట్టిగణపతులను వాడమని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందస్తు వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి.

## 4వ రోజు రిలే నిరిహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కూడేరు మండల తెదేపా నాయకులు

**కూడేరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త**

తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజి ముఖ్య మంత్రి అక్రమ అరెస్టుపై చంద్రబాబుకు తోడుగా మేమున్నామంటూ కూడేరు తెదేపా నాయకులు నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష సందర్భంగా శ్రీధర్ చౌదరి,బ్రహ్మయ్య,మాజి జడ్పిటిసి రామచంద్ర పిలుపు మేరకు కూడేరు మండల టిడిపి నాయకులు భారి జనసమీకరణతో రిలే నిరాహార దీక్షలో చంద్రబాబుకు మద్దతుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం కూడేరు మండల తెదేపా నాయకులు ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఉరవకొండ పట్టణంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మద్దతు తెలియజేయడం సరిగింది. కార్యక్రమం నందు మండల టిడిపి నాయకులు చోళసముద్రం మురళి,కురుగుంట మలోబులు,మాజి సర్పంచ్ ప్రసాద్,మాజి ఎంపిటిసి భాస్కర్ గౌడ్,బాటా వెంకటేశులు, ఎంఎం హోళ్లి దేవేంద్ర,రవి, నాగిరెడ్డిపల్లి చింతల నాయుడు, నిరంజన్, చంద్రబాబు నాయుడు, చంద్ర, జయరాం, ఎర్రిస్వామి, పూలకుంట నరేష్,లక్ష్మన్న, సుధకర, గుండం ఓబులేసు, నాగరాజు, శివయ్య,నాగరాజు,వడ్డే తిమ్మప్ప, రమేష్,శ్రీధర్ నాయుడు, ఓబులపతి,శివమ్మ,లక్ష్మిదేవి తదితర నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు హాజరు

**కూడేరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త**



ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పి.నారాయణపురం నందు విధులు నిర్వహిస్తున్న రమణ ప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఆవార్డు రావడం ఎంతో కృషి ఉంటుందని రాష్ట్ర స్థాయి ఆవార్డు రావడం ఎంతో గర్వకారనమని వారు చేసిన ఎంతో ఉన్నతమైన కృషి పట్టుదల వలన ఉపాధ్యాయులను గుర్తించి రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొని,ఉత్తమ ఆవార్డు గ్రహిత ఉపాధ్యాయులకు పూల మాలలతో,శాలువాలతో అభినందించారు.

## కార్మికలోకం ఏకం కావాలి

### - ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్



మాట్లాడుతున్న రావులపల్లి రవీంద్రనాథ్, శిక్షణ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 3 రోజులపాటు జరుగుతున్న రాష్ట్రస్థాయి ఉద్యోగ కార్మిక, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐజెయు జాతీయ కార్యదర్శి సోమసుందర్ నేతృత్వంలో జరిగిన శిక్షణా తరగతుల్లో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, వక్తలు ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సీనియర్ నాయకుడు రమేష్ ఇతర నాయకులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి చేస్తున్న పోరాటాలు, అసంఘటిత రంగం ప్రాముఖ్యత, కర్తవ్యాలు, సామ్రాజ్య వాద ప్రపంచీకరణ భారతదేశ సామాజిక ఆర్థిక రంగాలపై ప్రభావం, మతం కులం వర్గం, వర్గపోరాటాలు అనే అంశలపై వక్తలు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, నాయకులు కృష్ణుడు, రాజు, శ్రీనివాసులు, భాష, నారాయణ, అక్బర్, కృష్ణానాయక్, శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాయివిజ్ఞాన్‌లో వినాయక చవితి ఉత్సవాలు



గణపతి ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణప్త్ చతుర్ధి వినాయకచవిత వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యారామ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముందుగా అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పూజ అనంతరం విద్యార్థిని-విద్యార్థులకు ప్రసారం ఇచ్చి ఈకార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

**రాప్తాడు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు మండల కేంద్రంలోనే 4వ వార్డు మెంబర్ భోగం ముత్యాలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా భోగం ముత్యాలు తండ్రి నరసింహులుకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరుశేఖర్, గొర్రెలు మేకలు ఫెడరేషన్ చైర్మన్ నరసింహగౌడ్, కాంట్రాక్టర్ చంద్రవార్డు మెంబర్ జయన్న, మరూరు చెన్నారెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## నేడు విశ్వకర్మ జయంతి

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సంచాలకులు ఆదేశాల మేరకు శ్రీ విశ్వకర్మ జయంతి మహోత్సవంను ఈ నెల 17న ఉదయం 10:30 గంటలకు నగరంలో పాతూరు రాణినగర్ కూరగాయలమార్కెట్ దగ్గర వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చట్టప్రకారమే చంద్రబాబు అరెస్టు

### - వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గాజుల ఉమాపతి




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ లీగల్ సెల్ నేతలు

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్కిల్ స్కాంలో చట్టప్రకారమే అరెస్టు చేశారని వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గాజుల ఉమాపతి స్పష్టం చేశారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైసీపీ లీగల్ సెల్ నాయకులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ బద్దంగా జరిగింది కావున, అప్రజాస్వామికంగా కాదని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో జిఎస్‌టి, ఇంటలిజెంట్స్, ఇడి, ఐటి, సెబి వంటి అత్యున్నత సంస్థలు దర్యాప్తు చేపట్టి ఇందులో స్కాం జరిగినట్లు గుర్తించాయన్నారు. సీమెన్ సంస్థ కూడా ఆర్థిక లావాదేవీలను తమ ప్రమేయం లేదని స్పష్టం చేశాయన్నారు. అన్ని ఆధారాలతో చంద్రబాబును సిఐడి అరెస్టు చేసింది తప్పా ఇందులో వైసీపీ ప్రభుత్వ ప్రమేయం ఏ మాత్రం లేదన్నారు. సత్యసాయి జిల్లా లీగల్ సెల్‌ప్రధాన కార్యదర్శి గౌని నాగన్న మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టును తప్పుపడుతున్న పవన్ కళ్యాణ్ గతంలో కాపుల కుల పెద్ద అయిన ముద్రగడ పద్మనాభం పట్ల చంద్రబాబునాయుడు హయాంలో అమానుషంగా ప్రవర్తించినప్పుడు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. నగర లీగల్ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు మాట్లాడుతూ.. నిందారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి న్యాయ పరంగా తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలని, న్యాయమూర్తి తనకు విరుద్ధంగా వాదించిన న్యాయవాదులపై చంద్రబాబు అనుకూల మీడియా, టీడీపీ సోషల్ మీడియా వారి వ్యక్తిత్వ హననం చేస్తున్న తీరును రాష్ట్రంలోని మేధావులు, ప్రజలంతా గమనిస్తున్నారని స్పష్టం చేశారు. సమావేశంలో లీగల్ సెల్ నేతలు నాగిరెడ్డి, రియాజ్ అహ్మద్, లక్ష్మినారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, నరసింహారెడ్డి, మహబూబ్‌ఖాన్, గోకుళ్‌కుమార్ పాల్గొన్నారు.

## రజకులను కించపరిచేలా టీడీపీ నేతల వ్యాఖ్యలు

### - రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

శ్రీరామచంద్రునితో అవినీతి పరుడు చంద్రబాబునాయుడుని పోల్చడం




సమావేశంలో మాట్లాడుతున్న మీసాల రంగన్న

టీడీపీ దిగజారుడు తనానికి నిదర్శన మని రాష్ట్ర రజకాభి వృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న పేర్కొన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయం లో శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కిల్ స్కాంలో చంద్రబాబు నాయుడు ప్రమేయం ఉన్నట్లు సిఐడి అధికారులు స్పష్టమైన ఆధారాలతో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎవరో చాకలి వాడి.. మాటలు విని శ్రీరామ చంద్రుడు సీతను అడవులకు పంపాడని, అదే రీతిలో చంద్రబాబునాయుడు అరెస్టు జరిగిందని, టీడీపీ మహిళా నేత చేసిన వ్యాఖ్యలు రజకుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నా యన్నారు. చంద్రబాబునాయుడు గతంలో రజకులను ఎస్టీ జాబితాలో చేరు స్తానని హామీలు ఇచ్చి వారిని మోసగించాడని అయినప్పటికీ రజకులు ఏనాడూ చంద్రబాబును విమర్శించలేదన్నారు. రజకులను అగౌరవపరిచేలా మాట్లాడిన టీడీపీ మహిళ నేతలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైసీపీ కార్పోరేటర్ గుణశేఖర్, న్యాయవాది హనుమన్న, వైసీపీ నాయకులు నితేష్‌లతోపాటు రజక సంఘం నేతలు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తాడు

**శింగనమల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



నిరసన దీక్షలో టీడీపీ నేతలు

రాష్ట్రప్రభుత ్వం కుట్ర పన్ని నిరాదార మైన అభియోగాలతో టిడిపి అధినేత, మాజీ సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని చంద్రబాబు నాయుడు తిరిగి కడిగిన ముత్యంలా బయటికి వస్తాడని, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో బాబుకు తోడుగా దీక్ష 4వ రోజు బుక్కరాయ సముద్రం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతేని శ్రీధర్‌బాబు, అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి కె.రామలింగారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, అశోక్, లక్ష్మినారాయణ, కేశన్న, లక్ష్మినారాయణ యాదవ్, నరేంద్రయాదవ్, కోయగూర పెద్దన్న, బాబయ్య, చిదంబరి, నారాయణస్వామి, రెడ్డిపల్లి నాయుడు, గంగరాజు, రామకృష్ణ, తిరుపతయ్య, హర్ష వర్దన్, సి.వెంకటేష్, గ్రామకమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, సిపిఐ నుంచి చెన్నప్ప యాదవ్, మధు యాదవ్, రామాంజినేయులు, ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలవను పరామర్శించిన టీడీపీ నేతలు

**శింగనమల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



కాలవ శ్రీనివాసులుతో టీడీపీ నేతలు

తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అశ్వస్థతకు గురైన విషయం తెలుసు కున్న టీడీపీ నేతలు శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంకి వెళ్లి ఆయనను పరామర్శించారు. పరామర్శించిన అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, నరేంద్రకుమార్ యాదవ్, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి పాల్గొన్నారు.

## నారా చంద్రబాబుకోసం ప్రత్యేక పూజలు

**శింగనమల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం మాజీ జడ్పిటిసి శాలిని, మాజీ మండల కన్వీనర్ చితంబర దొరలు జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నారా చంద్రబాబునాయుడుని త్వరగా బెయిల్ రావాలని కలియుగ స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌పై ఒక్కరోజు శిక్షణ

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక సైన్స్ సెంటర్‌లో ఉన్నత పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులకు డివిజన్ వారీ నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌పై ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు హాజరై ప్రతి ఉపాధ్యాయుడు ఐఎఫ్‌పి ప్యానల్‌తో పాఠశాలు బోధించుటలో నైపుణ్యము సాధించాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృకృథాన్ని పెంపొందించాలన్నారు.

**CHANGE OF NAME**

I, Guduthur Rekha, R/o B-9, building no.1,kenkre Estate, cabesa Santacruz tiswadi, North Goa - 403005. In my passport bearing no.K4581477 my name was entered as Guduthur Rekha by virtue of marriage my name and address was changed as **GOPA REKHA,** W/o Gopa Gopinath, R/o 9/224, Sofia Street, Guntakal -515801, Anantapur dist. AP. Vide affidavit dated 8/9/2023 sworn before P.Babu, advocate & notary, Guntakal.

## వాహనదారుల ఇబ్బందులకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అనంత



గుంతలకు మట్టి తోలుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ నుంచి ఆలమూరుకు పోయే రహదారి అంత గుంతలు ఏర్పాడి వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండంతో వాహనదారుల ఇబ్బందులను స్థానిక సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకపోవడంతో ఆయన వెంటనే స్పందించి ఎస్ఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్స్ వారితో మాట్లాడి గుంతలు పడినచోటున మట్టీని తోలి గుంతలను పూడ్చాలని తెలపాడంతో ఎమ్మెల్యే మాట మేరకు ఎస్ఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్స్ వారు టీపర్‌తో గుంతలు పడినచోట మట్టీని తోలి గుంతలను స్థానిక నాయకుడు సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్ పూడ్చివేసే పనులను పవేక్షించి రహదారిపై పడిన గుంతలు అన్నింటిని పూడ్చివేయడంతో వాహనదారుల ఇబ్బందులను ఎమ్మెల్యే పరిష్కరం చూపడం జరిగిందని స్థానిక తెలిపారు.

## ఈ-క్రాఫ్ బుకింగ్‌లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే సహించం



ఈ-క్రాఫ్ బుకింగ్‌ను పరిశీలిస్తున్న ఏడిఎ వెంకటరాముడు.

**పామిడి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

ఈ-క్రాఫ్ బుకింగ్‌లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని గుత్తి ఏడిఎ వెంకటరాముడు ఆర్బీకేల ఉద్యోగులను హెచ్చరించారు. మండల పరిదిలోని రామరాజుపల్లిలో జరుగుతున్న ఈ-క్రాఫ్ బుకింగ్‌ను గుత్తి ఏడిఎ వెంకటరాముడు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ సేల్స్‌ను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. ఆర్బీకేల ద్వార అందుతున్న సేవలు, అందిస్తున్న ఎరువులపై ఆరా తీశారు. విఏఏలు ఈ-క్రాఫ్ బుకింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఆర్బీకేల ద్వార అందిస్తున సేవలను రైతులకు తెలియజేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ ఆర్బీకేల ద్వార అందుతున్న ప్రభుత్వ సేవలు, అందిస్తున్న ఎరువుల వివరాలను తెలియజేశారు. ఈ కార క్రమంలో గ్రామ సర్పంచు ముత్యాలరెడ్డి, ఏఈఓ శ్రీనివాసరావు, విఎస్ఏ ఉషా, ఆర్బీకే ఉద్యోగులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసిపి పార్టీ అధ్యక్షునిగా బైరెడ్డి రామచంద్రారెడ్డి

**కూడేరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:**



వైయస్సార్ పార్టీ కూడేరు మండల అధ్యక్షునిగా జల్లిపల్లి బైరెడ్డి రామచంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఈయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నన్ను మండల అధ్యక్షునిగా ఉన్నుకున్నందుకు ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికి,యువ నేత ప్రణయ్ రెడ్డికి,ఎంపిపి నారాయణరెడ్డికి, జడ్పిటిసి అశ్విని హరిష్‌రి యండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ మహత్తర బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ కోసం పని చేస్తానని ప్రతి కార్యకర్తను, నాయకులను కలుపుకోని ప్రతి గ్రామంలోను పర్యటించి పార్టీ ప్రతిష్ట పెరగడానికి సాయ శక్తుల కృషి చేసి పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవడానికి నిరంతరం పార్టీ కోపం పని చేస్తానని ఆయన తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలను ఆవిష్కరణ

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ప్రజాప్రతినిధులైయిన ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,వైస్ ఎంపీపీ 2 సాకే విజయలక్ష్మి,సర్పంచు నరసమ్మ తోపాటు అధికారులు పిలుపునిచ్చారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి 2,(రేకులకుంట) సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలను ఆరోగ్య సురక్ష యాఫ్‌లో నిక్షిప్తం చేయాలన్నారు.ఎవరికైయినా ఆరోగ్య సమస్యలు ఉంటే సెప్టెంబర్ 30 తేదిన జరిగే మెడికల్ క్యాంపుకు రావాల్సిందిగా తెలియ జేయడం జరిగింది.వైద్యసిబ్బంది గ్రామంలో ఇంటింటిని తిరిగి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం జరుగుతున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు తహశీల్దార్ రమాదేవి,యుఓఆర్‌డి దామోదరమ్మ,మండల జెసిఎస్ కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,సాకే లక్ష్మినారాయణ,కొర్రపాడు వైద్యాదికారి శ్రీహర్ష,తోపాటు వైద్యసిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 20న పివికెకెలో జాబ్‌మేళా

**అనంతపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈ నెల 20వ తేదీన పివికెకె ఇంజినిరింగ్ కాలేజీలో జాబ్‌మేళాను 24-7 ఏఐ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ బండి రమేస్‌బాబు తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలకు ఏదైన డిగ్రీ లేదా బీటెక్ 2011, 2022, 2023లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పాల్గొనవచ్చునని అన్నారు. ఇంటర్వ్యూ ప్రక్రియలో హెచ్ఆన్ ఇంటర్వ్యూ, ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంపికైన అబ్యర్థులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆఫర్ లెటర్ ఇచ్చి హైదరాబాద్, బెంగుళూరులోని సంస్థ విభాగాలలో నియమిస్తారని అన్నారు. వీరికి వార్షికాదాయం 2.4 నుంచి 3.2 లక్ష రూపాయల వరకు ఉంటుందని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 20వ తేదీన ఉదయం 9:30 గంటలకు తమ రెజ్యూంతో హాజరుకావాలని తెలిపారు.

## మట్టి గణపయ్యను పూజిద్దాం పర్యవరణాన్ని రక్షిద్దాం

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మట్టి గణపయ్యను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని నాల్గవ డివిజన్‌లో ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు అనంతపురం నగరంలోని పలు చోట్ల ముఖ్య అతిథిగా పాల్గొని మట్టి గణపతిలను పంపిణీ చేసిన నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి, కొగటం శ్రీదేవి, నగర ప్రజలు పాల్గొన్నారు.



04ATP13_04ATP13.qxd 16-09-2023 PM 11:02 Page 1



# ప్రజారోగ్యానికి ప్రాధాన్యత - ఎమ్మెల్యే వైవిఆర్


అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుత్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రప్రజల ఆరోగ్యం వారి సంరక్షణ కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వేల కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వ్యయం చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గుత్తి మున్సిపల్ పరిధిలోని చెట్నేపల్లిలో దాదాపు 85 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పట్టణంలోని జంగాలకాలనీలో మరో ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రజాసంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరు ఉచితంగా వైద్యసేవలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, కమీషనర్ శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ వరలక్ష్మి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్లు దివ్యాణి, బిందుభార్గవి, కౌన్సిలర్ రూతమ్మ, వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంతోషమే జగనన్న లక్ష్యం
## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

అన్ని వర్గాల ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుండువారిపల్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గుండువారిపల్లి, మామిడిమాకులపల్లి, కొలిమిరాలపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి బుక్‌లెట్ అందించారు. గ్రామాల్లో వీధిలైట్లు, హౌసింగ్ బిల్లులు, పెన్షన్ల గురించి ఎమ్మెల్యేకు గ్రామస్తులు వివరించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలియచేశారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఓ మునెప్ప, ఎంఇఓ సంపూర్ణ, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, ట్రాన్స్‌కో ఎఇ రామసూరారెడ్డి, డాక్టర్ సురేష్, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, వైకెపి ఎపిఎం గోపాల్‌అనిల్‌గుప్తా, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, ఆదినారాయణ, సరస్వతి, శంకర్, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి హరినాథ్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ దాదిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డప్ప, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, డీలర్లు రాజారెడ్డి, ఉత్తప్ప, నాగరాజు, ఆది, సుధాకర్, రాజు, మండల కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, కాసుల శంకర, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటికే చేరుతున్నాయన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశ్యంతో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు చర్యలను ప్రజలంతా ఖండించాలి

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రభుత్వం - సేవ్ డెమోక్రసీ ఇన్ ఏపి పేరుతో సంతకాల సేకరణ
- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - పెద్ద ఎత్తున మహిళల సంఘీభావం - కొనసాగుతున్న రిలే దీక్షలు




సంతకాలు చేస్తున్న టీడీపీ నాయకులు


దీక్షకు కూర్చున్న మహిళలు

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శనివారం బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం రిలే నిరాహార దీక్షలో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి దీక్ష శిబిరం సందర్శించి దీక్షలో కూర్చున్నారు. పెద్ద ఎత్తున మహిళలు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే రీతిలో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న దుర్మార్గపు చర్యను ప్రపంచ వ్యాప్తంగా ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని నిరసిస్తున్నారన్నారు. అవినీతి ఆరోపణలు చేసిన డిజైన్ టెక్ ఎండి వికాస్ కన్వేకర్ కూడా ఖర్చులకు జమ లెక్కలు చెప్తామన్నారు. దాన్ని కూడా ఖాతరు చేయడం లేదని, మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి పివి రమేష్ కూడా చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. జెఎన్‌టియు సిమెంట్ సెంటర్‌లో రాయలసీమలోని ఐదుజిల్లాల్లోని 35వేలమంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించారని ఇందులో 20 వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో దళవాయి రమాదేవి, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీన, కె.రంగనాథ్, కుళ్లాయప్ప, శీనానాయక్, ఎన్.రామాంజినేయులు, మారెన్న, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుంచపు వెంకటేష్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, సున్నం శ్రీనివాసులు, వరలక్ష్మి పాల్గొన్నారు.

**పలువురి సంఘీభావం :** చంద్రబాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు అర్బన్ టిడిపిశ్రేణులు సంఘీభావంప్రకటించారు. సీనియర్‌నాయకులు గద్దంసుబ్రహ్మణ్యం,సరిపూటి సూర్యనారాయణ, బాంబేడయింగ్‌నాగన్న,కొండయ్య,మాజీ డిప్యూటీ మేయర్‌గంపన్న, తలారిఆదినారాయణ, మారుతికుమార్‌గౌడ్, డిష్‌నాగరాజు, సరిపూటి రమణ, సుధాకర్‌యాదవ్, నారాయణస్వామి యాదవ్, రాజారావు, బొమ్మినేని శివ, పరంధామ, గొల్ల సుధాకర్‌నాయుడు, వంకదారి వెంకటకృష్ణలతోపాటు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు మద్దతు తెలుపుతూ సంతకాలను చేశారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం - ఎమ్మెల్యే


పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 20వవార్డులో శనివారం రెండవ నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. 2024 ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలి

- రైతులకు అప్పు మాఫీ చేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న సంఘం నాయకులు

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ గణేనాయక్ భవన్‌లో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజారామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధానంగా జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కార్యచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్-2023లో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావంతో రైతులు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో సాధారణ సాగు 9.15 లక్షల ఎకరాలు అయితే 6.22 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గార్లదిన్నె చెన్నారెడ్డి, మల్లికార్జున, బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఇప్పేరు నారాయణరెడ్డి, సూర్యకుమార్, లక్ష్మిదేవి, సువర్ణమ్మ, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతత్వంలోనే కృష్ణతత్వం
## - ఎమ్మెల్యే వైవిఆర్


ఎమ్మెల్యే వైవిఆర్ పల్లకి మోస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

రాగద్వేషాలకు అసూయలకు అతీతంగా ప్రేమతత్వంతో వ్యవహరించడమే కృష్ణతత్వానికి తార్కాణమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం త్రైతసిద్ధాంత ప్రభోదా సేవాసమతి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై కృష్ణుని విగ్రహాన్ని ఊరేగింపులో ఆయన పల్లకి మోశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్ అంజల, ఎంపిపి విశాలాక్షి, కమీషనర్ శ్రీనివాసులు, బిజెపి కిసాన్‌మోర్చా అధ్యక్షులు తిమ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జ్ఞానవేదిక అధ్యక్షులు శ్రీనివాసరావు, బ్రహ్మం, రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగరాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాపునేస్తం ద్వారా రూ.10.441 కోట్లు మంజూరు

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

వైఎస్ఆర్ కాపునేస్తం పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 6.961మంది లబ్ధిదారులకు రూ.10.441 కోట్ల రూపాయల మంజూరైనట్లు అధికారులు తెలియజేశారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 3,57,844 మంది లబ్ధిదారులకు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ల ద్వారా నేరుగా రూ.536.766 కోట్లను డిబిటి ద్వారా జమ చేసే కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిలా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగాఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, గోరంట్ల ఎంపిపి ప్రమీలమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తిప్పన్న తదితరులు పాల్గొని వీక్షించారు. అనంతరం అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాపు, తెలగ, ఒంటరి మరియు బలిజకులములకు చెందిన 45 నుండి 60 సంవత్సరాలలోపు మహిళలకు ప్రతి యేడాదికి రూ.15 వేల చొప్పున ఐదు సంవత్సరాలకు రూ.75 వేల ఆర్థిక సాయంను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మెగాచెక్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, బిసి కార్పోరేషన్ ఎఇఓ విజయలక్ష్మి, పలువురు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


మెగా చెక్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు దేశ విదేశాల్లో వ్యతిరేకత
## - వచ్చే ఎన్నికల్లో వైసీపీకి చుక్కలే - టీడీపీ రిలే దీక్షలో మాజీ మంత్రి పల్లె


రిలే దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**నల్లమాడ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త,**

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రంలో కాక దేశ, విదేశాల్లో కూడ ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఐటీ, ఇతర ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ బాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లమాడలో మండల కన్వీనర్ మైలేశంకర నివాసగృహం వద్ద నిర్వహించిన సామూహిక రిలే నిరాహార దీక్షలో పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు రాజ్యం ఏలితే నీతిపరులు జైలుపాలు అవుతారన్న నానుడిని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న విషయం ప్రజలందరికి తెలుసునని ఇటువంటి ప్రయత్నాల్లో ప్రజల వద్ద ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలు చులకనగా మారారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు చుక్కలు చూపించేందుకు అంత సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డి వ్యవస్థలన్నింటిని తన గుప్పెట్లో పెట్టుకొని ఒక నియంతలా పాలన చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, సలాంఖాన్, మైలే రామచంద్ర, పాపారాయుడు, బుట్టినాగభూషణంనాయుడు, దొన్నికోట కేశవరెడ్డి, బాబావలి, ప్రసాద్‌రెడ్డి, పుట్లరవి, మధుసూదన్‌రెడ్డి, అగ్గింరాముడు, మహేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి, మాజీ డీలర్ మైలేశంకర, ఐటీడీపీ నాయకులు మహేష్, మహేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కందికుంట ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన


కాగడాల ప్రదర్శన చేస్తున్న టీడీపీ నాయకులు

**కదిరి టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. శనివారం స్థానిక కందికుంట వెంకట ప్రసాద్ ఇంటి నుంచి కార్యకర్తలు, నాయకులతో కలిసి మనం పల్లి రహదారిలోని పెట్రోల్ బంక్ వద్దకు తరలి వెళ్లారు. కార్యకర్తలతో కలిసి కందికుంట వెంకట ప్రసాద్ శాంతి ర్యాలీ, కాగడాల ప్రదర్శనగా వెళ్తుండగా మధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీలు చేస్తుంటే అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అనంతరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలతో కలిసి పెట్రోల్ బంక్ వద్ద కాగడాలతో జాతీయ జెండా, టిడిపి జెండాలను చేతపట్టుకుని నిరసన తెలిపారు. ఒక అరాచక మైన పరిపాలనలో భాగంగా నేరపూరితమైన ఆలోచన ఉన్న వ్యక్తి అధికారంలో ఉంటే ఏ రకమైన పరిణామాలు ఉంటాయో ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలు చూస్తుంటే అర్థం అవుతోందన్నారు. అధికార దాహంతో నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి మితిమీరిన అధికార మదంతో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే దేశ చరిత్రలో జగన్ మాత్రమే అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 40 సంవత్సరాల సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తి రాష్ట్రాన్ని, అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించిన వ్యక్తిప్రతిపక్ష నాయకుడిగా, జాతీయ నాయకుడిగా అత్యున్నత నాయకత్వ లక్షణాలు కలిగిన బాబును ఏ రకంగా ఎ దుర్కోవాలో అర్థం కాక జగన్ తన వికృత బుద్ధితో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని దుయ్యబట్టారు. నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మచ్చలేని చంద్రుడుగా బయటికి రావాలి..

- శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో నూటొక్క టెంకాయలు కొట్టిన టీడీపీ నేత పిజెఆర్



101 టెంకాయలను కొడుతున్న టిడిపి నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై శనివారం గుంతకల్లుమండలం కసాపురం ఆలయంలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి 101 టెంకాయలు కొట్టి వేత పండితులచే పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం జ గన్‌రెడ్డి అభివృద్ధిని మరిచి కక్ష సాధింపులో భాగంగా బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ తన సొంత రాజ్యాంగం రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఉపయోగించి అరెస్టు చేయించారన్నారు. మరో పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి కృప కటాక్షాలతో మచ్చలేని చంద్రుడిగా నారా చంద్రబాబునాయుడు బయటికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ


గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తు దృశ్యాలు



**రాప్తాడు, సెప్టెంబర్ 16ప్రభాతవార్త**

రాప్తాడు మండలం చిన్మయనగర్‌లో శనివారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ప్రతి గడపలోనూ ఘన స్వాగతం లభించింది. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మతోపాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి జరిగిన లబ్దిని తెలియజేస్తూ అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం చెప్పుకునే స్థాయిలో ఏ ఒక్క పథకమూ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.